విశాలాంధ్ర శ్రీకాకుళం
బుధవారం 12, జూన్ 2024
పేజి నెం. 9

ప్రమాణ స్వీకారోత్సవానికి కంచిలి నేతలు

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు మంత్రి మండలి ప్రమాణ స్వీకారం బుధవారం విజయవాడ సమీపంలో గల కేసరిపల్లిలో జరగనున్న నేపథ్యంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం కంచిలి మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక బస్సులో మంగళవారం ఇక్కడ బయలుదేరారు. కంచిలి మండల టీడీపీ నాయకులు మాదిన రామారావు, జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్య, తదితరుల సారధ్యంలో సుమారు 50 మంది ఉత్సాహంగా బయలుదేరి ప్రమాణస్వీకారాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు పయనమయ్యారు.

దుర్గమ్మతల్లి మండపం నిర్మాణానికి భుర్లే కుటుంబం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం అడవి కొత్తూరు గ్రామంలో వేలసిఉన్న దుర్గమ్మ తల్లి మండపం నిర్మాణానికి కృష్ణాపురం గ్రామ పెద్దలు భుర్లే శ్రీనివాసరావు కుటుంబం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ నగదును దుర్గమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులకు భుర్లే అందజేశారు.

పవన్‌కళ్యాణ్ దృష్టికి బెంతు ఒరియాల సమస్యలు

- 167వ రోజుకు చేరిన బెంతోరియాలు నిరాహారదీక్ష

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటిలో బెంతోరియాలు చేపడుతున్న నిరాహార దీక్ష 167 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మంగళవారం బెంతోరియాలు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని చేపడుతున్న నిరాహారదీక్షకు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లోళ్ల రాజేష్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలోనే బెంతోరియాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బెంతోరియాలు కూటమి గెలుపుకు కీలకపాత్ర పోషించారని ఇదే విషయాన్ని తాను పవన్ కళ్యాణ్ తో విన్నవించి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులతో పాటు జల్లుపుట్టుగ బెంతోరియా సంఘ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారోత్సవ సభకు బయలుదేరిన బస్సులు

- జండా ఊపి బస్సులు ప్రారంభించిన జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్

విశాలాంధ్ర-అరసవల్లి: శ్రీకాకుళం: జనసేన పార్టీ అధ్యక్షులు, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకార మహోత్సవ సభకు బస్సులను శ్రీకాకుళం జిల్లా జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ ప్రారంభించారు. శ్రీకాకుళం లోని ఒకటో డిపోలో ఈ బస్సులను ఆయన జెండా ఊపి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దానేటి శ్రీధర్ మాట్లాడుతూ 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలతో జనసేన పార్టీ గెలుపు దేశ చరిత్రలోనే గొప్పదని చెప్పారు. రాష్ట్రంలో విముక్తి వైకాపా నినాదంతో వెళ్లిన పవన్ కళ్యాణ్ ను ప్రజలు ఆదరించారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఎన్నో త్యాగాలు చేసిన పవన్ కళ్యాణ్ భవిష్యత్ తరాల నాయకుడని పేర్కొన్నారు. రాష్ట్రంలో సువరిపాలన అందించేందుకు ఎన్డీఏ కూటమితో భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా పవన్ కళ్యాణ్ కు ప్రశంసలు అందజేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనసేన నాయకులు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారోత్సవ సభకు క్షేమంగా వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోవాలని డాక్టర్ దానేటి శ్రీధర్ ఆకాంక్షించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి నిరోషా రాజీనామా

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం నియోజకవర్గం హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) అధ్యక్ష పదవికి సారిపల్లి నిరోషా రాజీనామా చేశారు. ఈమె రాజీనామా పత్రాన్ని ఏఎంసీ కార్యదర్శి ఎం.కాళేశ్వరరావు కు అందజేశారు. ఈమె వైసిపి మండల అధ్యక్షులు సారిపిల్లి ప్రసాదరావు సోదరుని భార్య నాలుగు నెలలు క్రితం వైసిపి ప్రభుత్వం ఈమెను ఏ.ఎం.సి చైర్మన్‌గా నామినేట్ చేశారు కాగా వైసీపీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ తన ఏఎంసీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె తన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. రాజీనామా పత్రాన్ని ఆమోదం కోసం ఉన్నతాధికారులకు పంపించినట్లు కార్యదర్శి తెలిపారు.

టిడిపి విజయంపై గ్రామదేవతకి సంబరాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించినందుకు టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాలి మండలం రుంకు హనుమంతపురం పంచాయతీ హనుమంతపురంలో మంగళవారం టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామదేవతకి సంబరం చేశారు. ఈ మేరకు ఎంపీగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గా కింజరాపు అచ్చెన్నాయుడు అత్యదిక మెజారిటీతో విజయం సాధించడం పట్ల గ్రామ దేవత శ్రీ పాల పోలమ్మ తల్లి తమ కోరిక తీర్చి టిడిపికి విజయం వరించినందుకు మొక్కుకున్న మొక్కులు తీర్చుకున్నామని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ని గౌరినాయుడు, ఎన్ని నాగేశ్వరరావు ఎన్ని డిల్లేశ్వరరావు, ఎన్ని శ్రీకాంత్ తెలిపారు. మేళ తాళాలతో ఆలయానికి వెళ్లి అమ్మ తల్లికి ముగ్రాటలతో చల్లదనం చేశామని తెలిపారు.

కన్నుల పండుగగా శ్రీఉమాపాలేశ్వర కల్యాణం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండల కేంద్రం సంతబొమ్మాళి లో వెలసిన శ్రీ ఉమా పాలేశ్వరస్వామి స్వామి కళ్యాణం మంగళవారం కన్నుల పండుగగా జరిగింది. వేద పండితులు విశ్వనాధ శర్మ (పలాస)ఆధ్వర్యంలో పలువురు పండితులు ఈ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు, పాలేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏటా జరగనున్న ఈ కల్యాణ మహోత్సవం ఈసారి రెండు రోజులు పాటు నిర్వహించారు. ముందు రోజు ఉమా పాలేశ్వర స్వామి కి మహా రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అలాగే ఈ రోజు ఉదయం సప్త సతి మహచండి హెూమం దాదాపు 4గంటల పాటు నిర్వహించారు. సాయంత్రం ఉమా పాలేశ్వర స్వామి కళ్యాణం గణపతి పూజ తో ప్రారంభమై అత్యంత భక్తి శ్రద్దలతో కన్నుల పండుగగా వేద పండితులు నిర్వహించారు. ఈస్వామి కల్యాణానికి మండల కేంద్రం సంతబొమ్మాళితో పాటు కోటబొమ్మాళి నుంచి భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణం లో పాల్గొన్న వందలాది మంది భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు .

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇప్పటి వరకూ కేంద్ర విమానయాన శాఖ మంత్రి గా ఉన్న జ్యోతిరాధిత్య సింధ్యా ని, సంబంధిత అధికారులను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి పలాస నేతలు

విశాలాంధ్ర-పలాస: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా బుధవారం విజయవాడ గన్నవరం సమీపం కేసరపల్లి ఐటీ పార్కు వద్ద జరిగే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పలాస నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి ఆద్వర్యంలో మంగళవారం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా వెంకన్న చౌదరి మాట్లాడుతూ విజయవాడ బయలుదేరిన పలాస నియోజకవర్గం కూటమి కార్యకర్తలకు భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పలాస నుంచి నాలుగు బస్సులు బయలుదేరాయని తెలిపారు. ఆయనతో పాటు లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, సవర రాంబాబు, గూన మన్మధరవు, బల్ల ఆనంద్ తదితరులు ఉన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ-కవిటి : మండల కేంద్రమైన కవిటి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. ముందుగా వైద్య ఆరోగ్యశాఖ తమ నివేదికను చదివిరిపించారు.మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి విద్యాశాఖ నివేదిక చదివి వినిపించారు. జూన్ 12వ తేదీ నాటితో స్కూల్ కమిటీ చైర్మన్ గడువు ముగుస్తుందని తదుపరి మండల విద్యాశాఖ అధికారి స్కూల్ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తారని వివరించారు. ఉద్యానవన శాఖ అధికారిని మాధవి లత మాట్లాడుతూ ఉద్యానవన రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా ఉచితంగా జీడి,కోకో మొక్కలు రైతులు సాగు చేయడానికి అందించడం జరుగుతుందని కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రం ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రాహి, తాహసిల్దార్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

శిరీషకు లోకేష్ అభినందన

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర రాజధాని అమరావతిలో తెలుగుదేశం పార్టీ శాసన సభా పక్ష సమావేశానికి మంగళవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరయ్యారు. శాసన సభా పక్షనేతగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ఎన్నుకొనేందుకు జరిగిన సమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గౌతు శిరీషను అభినందించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అన్నీ వేళాలా పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

ఘనంగా చింతామణి అమ్మవారి సంబరం

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటిలో గ్రామ దేవత శ్రీ చింతామణి అమ్మవారి సంబరాన్ని గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమ్మవారి ప్రతిరూపమైన గజ ముద్దలతో పుర వీధుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళికా వేషధారణ,కోయి నృత్యాలు, తీన్మార్,అఘోరాలు,ధూమ్ ధమాకా ధూమ్ నృత్యం,దాండియా కోలాటం జానపద నృత్యాలు,తప్పెడు గుళ్ళు, పులి మేక తో పాటు వివిధ రకాల వేషధారణలు,సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

విమానయానశాఖా మంత్రికి మండల టీడీపీ నేతలు అభినందనలు

విశాలాంధ్ర-పొందూరు: సిక్కోలు జిల్లా ప్రజల ప్రయోజనాల కోసం నిరాంతరం ప్రజలతో మమేకమై పనిచేసిన త్యాగధనులు కింజరాపు వంశీయుల ముద్దుబిడ్డ కు నరేంద్రమోడీ మంత్రివర్గంలో విమానయానాశాఖామంత్రిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా కింజరాపు రామ్మోహన్నాయుడుకు పొందూరు మండల తెలుగుదేశం పార్టీ రథసారదులు మండల పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి వండాన మురళీకృష్ణ, జిల్లా తెలుగు యువత సయుక్త కార్యదర్శిబలగ శంకర భాస్కర్,పార్లమెంటరీ పార్టీకార్యవర్గ సభ్యులు సిపాన శ్రీ రంగనాయకులు,జిల్లా టీడిపి కార్యవర్గ సభ్యులుచింతాడ వాసుదేవరావు,లోలుగు వెంకట్,చోళ శ్రీనివాసరావు,పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షులుఅనకాపల్లి శ్రీ రంగనాయకులు(చిన్న రంగ) మండల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు విత్తన నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండలంలోని రైతులు 2024 25 ఖరీఫ్ చేసినట్టు గాను వరి విత్తన నమోదు ప్రక్రియ మొదలైందని గ్రామ స్థాయి లోని వ్యవసాయ అధికారి ద్వారా రైతులకు కావలసిన వరి విత్త నాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసు కోవాలని వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 5216 హెక్టార్ల వరి విస్తీర్ణం ఉందని, 1290 క్వింటాళు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. అందుబాటు లో ఉన్న విత్తనాలు రాయితీ ధర మాటే రు సాంబ, సాంబ మసూరి 25 కేజీల బ్యాగు పై 250 రూపాయలు రాయితీ ప్రభుత్వం అందించడం ఉందని తెలిపారు. అలాగే మిగిలిన రకాలకు 300 రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉంటుందన్నారు. ఇంద్ర, అమర, శ్రీ ధృతి, స్వర్ణ, శ్రీకాకుళ సన్నాలు, సోనా మసూరి 30 కేజీల బ్యాగు పై 300 రూపాయలు రాయితీ ఉంటుందని వివరించారు. రాయితీ విత్తనాలు కావలసిన రైతులు త్వరితంగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆ ప్రకటనలో వివరించారు.

అమ్మవారి మొక్కు చెల్లించుకున్న స్వాతి శంకర్



విశాలాంధ్ర-గార: మండలం కొర్ని గ్రామంలోని పోలమాంబ తల్లి అమ్మవారిని ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు స్వాతి శంకర్ మంగళవారం దర్శించుకున్నారు. ఎన్నికల్లో గొండు శంకర్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన నేపథ్యంలో అమ్మవారికి స్వాతి శంకర్ మొక్కు చెల్లించుకున్నారు. పోలమాంబ అమ్మవారికి మూగ్రాటలతో చల్లదనము చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చివరివరకు జగన్మోహన్‌రెడ్డి వెంటే ఉంటా...

- జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న శ్రీకాకుళం జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు మెంటాడ స్వరూప్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఎన్నికల్లో గెలిచిన ఓడిన, తాము జగన్మోహన్ రెడ్డి వెంటే ఉంటామని శ్రీకాకుళం జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు మెంటాడ స్వరూప్ అన్నారు. జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం స్వరూప్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డితో మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థి విభాగం, యువతను పార్టీలో చేరే విధంగా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పని చేస్తామని చెప్పారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏ అవసరము వచ్చినా తాను అండగా ఉంటానని అధైర్య పడవద్దు అని తమకు చెప్పారని స్వరూప్ వివరించారు.

ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ సొబగులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 12న బుధవారం ప్రమాణస్వీకారం చేయనుండటంతో మంగళవారం రంగు రంగుల విద్యుత్ దీపాలతో శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయాన్ని అలంకరించారు. కలెక్టరేట్ తో పాటు జిల్లాలోని అన్ని ముఖ్య అధికార కార్యాలయాలన్నీ విద్యుత్ వెలుగులతో దగదగలాడుతున్నాయి. శ్రీకాకుళం మున్సిపల్ కార్యాలయం, డిఆర్డిఎ, ఆర్డీవో, జిల్లా పరిషత్, డ్వామా, ఎపియంఐపి, మైనింగ్, కోఆపరేటివ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, సెట్రశ్రీ, పర్యాటక శాఖ కార్యాలయాలతో పాటు అన్ని తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ అధికారుల కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, పిరమిట్లుగొలిపేలా విద్యుత్ కాంతిని ఏర్పాటు చేశారు.

జగన్‌ను కలిసిన జిల్లా వైసిపి నాయకులు



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వైసిపి ఓటమి తరువాత జిల్లా వైసిపి నాయకులు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ మంగళవారం జగన్ నివాసంలో మంగళవారం కలిసి ఓటమి గల కారణాలు, పార్టీ బలోపేతం తదితర విషయాల మీద చర్చించారు. జిల్లా నుంచి మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, వైసిపి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎచ్చెర్ల మాజీ ఎంఎల్‌ఏ గొర్లె కిరణ్ కుమార్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, జిల్లా వైసిపి సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు తదితరులు కలిశారు.

శిథిలం... ఆ భవనం

- రాజకీయ రంగు తో ఖాళీ చేసేందుకు ససేమీరా
- కోట్ల విలువ దక్కించుకునే యత్నం...
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన యజమాని

విశాలాంధ్ర-ఆమదాలవలస : పట్టణ నడిబొడ్డులో పురాతన భవ నం శిథిలావస్థకు చేరుకుంది. భవనా న్ని తొలగించేందుకు మున్సిపల్ అధి కా రులు కనీస చర్యలు చేపట్టలేదు. ఏడు షాపులు ఆ భవనంలో నడుస్తున్నాయి. ఏ క్షణమైనా ప్రమాదం సంభ వించ వచ్చని ఆందోళనలో స్థానికులు ఉన్నారు. పట్టణానికి గుండెకాయ వంటి దేవి విలాస్ 1925లో మాటూరి రామారావు కుమారుడు మాటూరి నారాయణరావు వాటాగా వచ్చింది. వందేళ్ళ వయసు దాటిన భవనంలో వ్యాపారాలు చేస్తున్న వారు భవనా న్ని ఖాళీ చేసేందుకు నిరాక రిస్తున్నా రు. భవన యజమాని శ్రీకాకుళం నుంచి పార్వతీపురం లో నివాసం ఉంటున్నారు. 2014 నుంచి భవనా న్ని తొలగించేందుకు యజమాని ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజకీయ అడ్డం కులతో మున్సిపల్ అధికారు లు కనీస చర్యలు చేపట్టలేదు. స్థాని కంగా ఉండే ఒక బట్టల వ్యాపారి ఈ తంతు నడిపి స్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అందులో ఉన్న వ్యాపారు లను ఖాళీ చేయమంటే ఒక్కొక్కరికి 30 లక్షల పరిహారం ఇస్తే ఖాళీ చేస్తా మని తెగేసి చెప్పడంతో చేయగలి గింది లేక జిల్లా కలెక్టర్ కు నారాయణ రావు మొరపెట్టుకున్నారు. శిథిల భవనంలో ఉంటున్న వ్యాపారులను ఖాళీ చేయించి ఆ స్థలాన్ని మాకు అప్పగించాలంటూ సదరు నారాయ ణరావు లిఖితపూర్వక దరఖాస్తును కలెక్టర్కు అందించారు. రాజకీయ ఒత్తిళ్లతో నారాయణరావు గ్రీవెన్స్ ను పరిశీలించిన దాఖలాలు కనిపించ లేదు. వర్షం పడితే చాలు బిక్కుబిక్కు మంటూ చుట్టుపక్కల వ్యాపారులు జీవనం సాగిస్తున్నారు. పట్టణ ప్రధాన రహదారి రైల్వే స్టేషన్ కు ఆపోజిట్ లో ఉన్న ఈ భవనం పట్టణాని కే వెన్నెముక లాంటిది. సుమారు పది కోట్లు విలువ చేసే దీన్ని మధ్యవర్తులు సగం ధర కూడా రానీయకుండా అడ్డు కుంటున్నా రనే విమర్శలు ఉన్నాయి. వ్యాపారులకు పరిహారం ఇస్తే కానీ ఖాళీ చేయమంటూ మొండి కేస్తున్నా రు. ఈ బట్టల వ్యాపారి వ్యాపారుల అండగా ఉన్నానంటూ చక్రం తిప్పే పనిలో ఉన్నారు. జామి చిట్టి పేరున 7 కోట్లకు అగ్రిమెంట్ కుదుర్చు కున్న ట్లు బజార్లో బులిటెన్ విడిచిపెట్టారు. ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్ ఈ భవనాన్ని కొనుగోలు చేస్తున్నట్లు ప్ర చారం చేస్తున్నారు. నారాయణ రావు కు అందులో సగం అందించి మిగిలి నది వ్యాపారులకు పంచిపెట్టే యోచనలో పావులు కదుపుతున్నట్లు తెలు స్తోంది. ఈ తరుణంలోనే ఐదు కోట్ల రూపాయలకు ఒక పార్టీకి చెందిన నాయకురాలు కొనేందుకు గతంలో ఇదే వ్యా పారి మంతనాలు జరిపారు. ఏమైందో ఏమో గాని ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్ కు అందించేందుకు సిద్ధపడు తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఇంతటి శిథిల భవనాన్ని తొలగించ డంలో ఎందుకో మునిసిపల్ అధికా రులు కినుకు వహిస్తున్నారో తెలియ వలసి వుంది. కూల్చేందుకు సిద్ధంగా ఉన్న ఆమదాలవలస రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న భవనము ఇది కూలి పోతే చాలా మంది వరకు మృతి చెం ది అవకాశం ఉంది. అధికారులు స్పం దించి తగు చర్యలు చేపడితే ప్రాణా పాయం లేకుండా కాపాడగలుగుతా రు. ఇప్పటికే వెనుక భాగం కూలిపో యింది.

పట్టించుకోని అధికారులు... భవనం శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ ఆ భవనాన్ని తొలగించేందుకు పుర పాలక సంఘ అధికారులు కనీసచర్య లు చేపట్టలేదు. 2016లో అప్పటి కమిషనర్ నివాసం ఉంటున్న వ్యాపా రులకు నోటీసులు అందించారు. దీంతో రాజకీయ రంగు పులు ముకున్న భవనంలో అధికారులపై మౌఖిక ఆదేశాలు రావడం తొలగించేందుకు మౌన ముని పాత్రలు వహించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పెద్ద చెరువు వద్ద ఉన్న కట్ట డాలను తొలగించేందుకు ఉపక్రమిం చి కొన్నింటిని తొలగించి మిగిలిన వాటిని వదిలేశారు. మున్సిపాలిటీలో ఉన్న దురాక్రమణ లు తొలగి పోతా యి అన్న ప్రజల్లో ఉన్న ఆనందాన్ని ఒక్క సారిగా ఆవిరి చేశారు. ఆక్రమణలు తొలగించేందుకు మునిసిపల్, పోలీ స్, రెవిన్యూ, పాలకవర్గం సభ్యు లతో కమిటీని కూడా వేశారు. అప్ప టికి చర్యలు చేపట్టకపోవడంతో ఆ విష యం ప్రజలు కూడా మర్చిపో యారు. 1925 నాటి భవనం ఏ క్షణ మైనా కూలి పోవచ్చునే అనుమా నం ఇంజ నీరింగ్ అధికారులకు ఉన్నప్ప టికీ చర్యలు చేపట్టేందుకు సాహసిం చడం లేదని తెలుస్తుంది.

పట్టణానికి ఆయువు పట్టు... పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ భవంతి మంచి వ్యాపార కూడలి. పట్టణానికి ఆయువు పట్టుగా ఉన్న దీనిపై ప్రము ఖుల కన్నుపడింది. ఎవరికి వారు త మ సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఈ భవన సూపర్వైజర్ గా ఉంటున్నారు. నెల నెల సుమారు 60 వేల రూపా యలు అద్దెలు వసూలు చేసి పార్వ తీపురం లో ఉన్న మాటూరి నారాయ ణరావుకు అందించేవారు. వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత నెమ్మది గా స్థానిక బట్టల వ్యాపారి అధికారా న్ని చేజిక్కించుకున్నారు అనే వాదన వినిపిస్తోంది. పురాతన భవనాలు పలు పట్టణాల్లో శిథిలమవుతున్న సంఘటనను చూసి కూడా అధికా రులు చర్యలు చేపట్టకపోవడం విశే షం. శిథిల భవనాన్ని తొల గించ డంలో చర్యలు తీసుకొని నాయ కులు దాన్ని సొంతం చేసుకునేందుకు ఆత్రుత పడుతున్నారన్న విమర్శ లేకపోలేదు. ఈ విషయమై భవన యజమాని పలుమార్లు అధికారు లకు విన్న వించుకున్నప్పటికీ కనీస చర్యలు చేపట్టలేదు. ఎప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని స్థానికుల ప్రాణాలు కాపాడాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఈ విషయమై మున్సిపల్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వివరణ కోరగా పలుమార్లు నోటీసు అందించా మని అయినా యజమాని పట్టించు కోలేదని ఎన్నికల పూర్తయిన తర్వాత సిబ్బందిని పెట్టి తొలగించేందుకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని వివరించారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, ఆమదాలవలసలో

O.S. 95/2023

Between
సింగూరు వేణు... వాది
And
సూర నేతాజీరావు... ప్రతివాది

టు :
సూర నేతాజీరావు
S/o. లేటు రాజారావు
డో.నెం. 1-366, పప్పులవీధి,
కొర్లకోట గ్రామం, ఆమదాలవలస మండలం
శ్రీకాకుళం జిల్లా.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైనెంబరులోగల దావాపైన తెలుపబడిన సొమ్ము రాబట్టు నిమిత్తం వేసియున్నారు. సదరు యొక్క దావా మీ యొక్క హాజరు నిమిత్తం తేది 26-06-2024దిన ఉదయం 10.30 గంటలకు వాయిదా అయివున్నది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట వాయిదా తేది నాడు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరయి మీకు గల అభ్యంతరాలను తెలియజేయవలసిందిగా కోరడమైనది. లేనిఎడల మీ పరోక్షమున దావా డిక్రీ చేయబడును.

తమ్మినేని అన్నంనాయుడు
నోటరీ & న్యాయవాది
ఆమదాలవలస
ఫోన్ : 9948045727

తేది. 12-06-2024